**పత్రికా ప్రకటన** **తేది. 18.08.2017.**

## పోలీస్ తరహా సైరన్ వాడుతున్న ప్రైవేట్ కారు సీజ్ మరియు దానిని ఉపయోగించిన వారిపై చట్టపరమైన చర్యలు.

ది. 18.08.2017వ తేది నాల్గవ సింహం యాప్ ద్వారా వచ్చిన సమాచారం మేరకు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎ.పి 20 ఎ.పి 3666 నెంబరుగల బ్లాక్ సఫారి ప్రైవేట్ కారు పోలీస్ సైరన్ వేస్తూ చుట్టుప్రక్కల వారిని ఇబ్బంది కలిగిస్తూ వస్తుందని ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే ఒన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ గారు సదరు కారు ఆచూకీని తెలుసుకుని కారును సీజ్ చేయడం జరిగింది.

ఎ.పి 20 ఎ.పి 3666 అను నెంబరు గల కారును విజయవాడ, ఆర్ ఆర్ అప్పారావు వీది, ఒన్‌టౌన్‌కు చెందిన జంపల తులసీరామ్ అను అతను తనకున్న బ్లాక్ సఫారి కారుకు యమ్.వి.యాక్ట్ రూల్స్‌కు వ్యతిరేకంగా నిషేధిత పోలీస్ సైరన్‌ను బిగించి, విజయవాడ నగరంలో తిరుగుతున్నట్లు ఈ సైరన్ వల్ల అసౌకర్యానికి లోనైన వారిలో ఒకరు నాల్గవ సింహం యాప్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే స్పంధించిన ఒన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ సమాచారం అందుకుని, ఈ వాహనం గురించి ఆరా తీసిన ఒన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్‌గారు ఈ రోజు, నగరంలో తిరుగుతున్న ఆ వాహనాన్ని నడుపుతున్నా జంపల తులసీరామ్ వ్యక్తిని అదుపులోకి తీసుకుని, ఆ కారుని సీజ్ చేశారు యమ్.వి.యాక్ట్ రూల్స్‌ను అతిక్రమించిన అతనిపై చర్యలు తీసుకొవడమైనది. ఇతనితోపాటు ఆ కారును యమ్.వి.యాక్ట్ రూల్స్‌కు వ్యతిరేకంగా కారుకు పోలీసు తరహా సైరన్ బిగించినందుకు కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

చట్టప్రకారం కొన్ని తరహా సైరన్లను పోలీస్, అగ్నిమాపక, అంబులెన్స్ మరియు కొన్ని కొన్ని ప్రత్యేక సర్వీసులకోసం నిర్దేశించడమేనది. దీనిని అతిక్రమించి కొందరు, తమ వాహనాలకు, యమ్.వి.యాక్ట్ రూల్స్‌ను ఉల్లంగిస్తు అటువంటి సైరన్లను వాడుతు ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారు.

ఇటువంటి సైరన్లను అనుమతి లేని వాహనములను ఎవ్వరైనా వాడినట్లైతే వెంటనే అట్టి వాహన్నాన్ని సీజ్ చేయడమే కాకుండా, వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలను తీసుకోంటామని తెలియజేస్తున్నాము. ఈ విషయమై ప్రజలు కూడా సమాచారం ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

-- xx --